



# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )


మంగళవారం 05 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## రేషన్ కార్డు లేకపోయినా

# ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం
- రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు
- పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి
- పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు వేయండి
- తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి
- తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సమీక్ష





కూసుమంచి, కెరటం న్యూస్

రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు మిగతా 2లో..

## ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- వంట గదిలో గంటె తిప్పి కూరను పరిశీలించిన ఎమ్మెల్యే

4



## నేడే రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం...

- వేలాదిమంది గిరిజనులతో సాంస్కృతి సంప్రదాయాలతో ప్రదర్శన...
- హాజరవుతున్న పలువురు నేతలు...
- భక్త రామదాసు కళాక్షేత్రాన్ని పరిశీలించిన తెలంగాణ గిరిజన సంఘం నాయకులు....

4



## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా

# ప్రమాణాలు పాటించాలి

- మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మిగతా 2లో..



# రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి..)

ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉ ండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్దాక్షిణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని.. అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ







**ఖమ్మం బ్యూరో,కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ వైరా రోడ్డు ఎస్.ఆర్ గార్డెన్స్ లో నిర్మల హైస్కూల్ సూరపనేని శేషుకుమార్ (లేటు)-నిర్మల కుమారుడు యోగిరామ్-నవీన వివాహ వేడుకకు నామ, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ లో పార్క్ రెస్టారెంట్ లో ఖమ్మం పిఆర్ ఈఈ గుర్రాల వెంకటరెడ్డి మనవడు రిధాన్ రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుక లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, నామ సేవ సమితి సభ్యులు రాజేష్, రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్ నగర్, నెంబర్-10 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 75 లక్షల తో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం, లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. డ్రయిన్ల పై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమనలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని, మున్నేరు వరదల కు కారణం ఇదేనని అన్నారు. చేసే పని పది కాలాల పాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారిన పడరని, ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాదాకిషోర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా. పి. శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, లకావత్ సైదులు నాయక్, రావూరి సైదుబాబు, మేడారపు వెంకటేశ్వర్లు, చల్లా ప్రతిభారెడ్డి పబ్లిక్ హెల్త్ ఈ ఈ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నా వివాహానికి రండి..ఆశీర్వదించండి

- ఎంపీ వద్దిరాజుకు ఆకుల శివ ఆహ్వానం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తన వివాహానికి రావలసిందిగా కోరుతూ యువ వ్యాపారవేత్త ఆకుల శివ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన ఆకుల లక్ష్మణ్ (లేట్) -వనమాల ప్రథమ పుత్రుడు శివ పెళ్లి ఈనెల 10వతేదీ ఆదివారం ఉదయం 10:30గంటలకు హైదరాబాద్ నివాసి ఈసంపల్లి సంపత్ (లేట్)-స్వరూప ఏకైక కూతురు రమ్యతో సోమాజిగూడ జయ గార్డెన్స్ లో జరుగుతుంది. ఈ సందర్భంగా శివ మున్నూరుకాపు ప్రముఖులు మంగళారపు లక్ష్మణ్ తో పాటు సోమవారం ఎంపీ రవిచంద్రను కలిసి పెళ్లి పత్రికను అందజేశారు.

## హమాలీ కార్మికుడుకి ఆర్థిక సహాయం...

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సిఐటీయూ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఆటో ప్రమాదం లో గాయపడ్డ దాసరి ఐలయ్య కు 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షులు (సీఐటీయూ) వై విక్రమ్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ హమాలీలు మరింత ఐక్యంగా వుండి పేద కార్మికులకు ఆర్థిక సహకారం అందించడం అభినందించదగ్గ విషయం అని



తెలిపారు. మార్కెట్లో ఏ హమాలీ కు ఇబ్బంది వచ్చినా అన్నీ రకాలుగా సహకారం ఇవ్వడం కార్మికుల ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు అందవలసిన ఇతర బెనిఫిట్స్ కూడా సీఐటీయూ ఆధ్వర్యంలో అధికారులతో మాట్లాడి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గొడుగు సైదులు, సీతయ్య నాయకులు అరిగ బీరప్ప, ఆకుల వెంకటేశ్వర్లు, బడిసే రామకృష్ణ, శనిగారపు శ్రీను, బడిక నరసింహారావు పాల్గొన్నారు.

ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్

# ఎంపీ వద్దిరాజుకు ఘన సత్కారం...







హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ గౌరవ సలహాదారు ఆదాలత్ నరేందర్, గౌరవాధ్యక్షులు వెంపటి ఉపేందర్, అధ్యక్షులు సునావత్ కిషన్, కార్యదర్శి ఎస్కే జానీ, ఉపాధ్యక్షులు బుర్ర కృష్ణ, ఏస్కే రహీం, సంయుక్త కార్యదర్శి గిరి, కార్యవర్గ సభ్యులు ముదిశెట్టి రామ్మూర్తి,నామాల నరసింహారావు, గోవింద భద్రం, వెంపటి వెంకటేశ్వర్లు, వడ్లకొండ శ్రీనివాస్, దిలీప్ కుమార్, స్వామి, చిట్టిబాబు, పని శేఖర్ రెడ్డి,అంజయ్య, సైదులు, రాంబాబు, నవీన్ కుమార్, హనుమంతు, సీతారామారావు, వెంకటేష్ తదితరులు ఎంపీ రవిచంద్రను సోమవారం సన్మానించారు.

# అన్నదాతలకు సేవ చెయ్యడం నా అదృష్టం

- పంట రుణాల పంపిణీలో చైర్మన్
- కొండపైకి శేఖర్‌రెడ్డి



చింతకాని, కెరటం న్యూస్

దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు సేవ చెయ్యడం నా అదృష్టంగా భావిస్తున్నానని చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ రైతు సోదరులకు పంట రుణాలు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం రూ. 59.22 లక్షల రూపాయల మొత్తాన్ని రైతు సోదరులకు సోమవారం అందజేయడం జరిగింది. రుణాలు పొందిన రైతులు సొసైటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆనందం వ్యక్తం చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు కావలసిన ఎరువులు, వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులో ఎలాంటి లోటు లేకుండ సొసైటీ నిల్వలు ఏర్పాటు చేయడం జరిగింది. మరియు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశంతో చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో చింతకాని మరియు నాగిలిగొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంజరిగింది. వరి ధాన్యం దొడ్డు రకాలు ఒక క్వింటాకు రూ. 2320 /-, మరియు సన్న రకం ధాన్యం ఒక క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం వారి బోనస్ తో కలిపి రూ.2820/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు తాము పండించిన వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి సరియైన ధర పొందవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిని రవి, పాలకవర్గ సభ్యులు జల్లి కుమారి, ఇలారపు బాబు, కార్యదర్శి మారగని శ్రీనివాసరావు, పెద్దలు వేముల నరసయ్య, సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# కుమ్మరుల ఐక్యత చాటుదాం...!

- కులగణనలో కుమ్మరి అని మాత్రమే రాద్దాం
- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కులగణన కార్యక్రమంలో కుమ్మరులంతా పాల్గొని ఐక్యత చాటాలని శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎన్టీఆర్ మార్గ్ లోని వారి కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జరిగిన కుటుంబ సర్వేల్లో బీసీ, బీసీ బి, శాలివాహన ప్రజాపతి అని ఇలా ఒక్కొక్కరు ఒక్కోలాగా నమోదు చేయడం వల్లన తమ బలం ఇంత అని ఖచ్చితంగా చూపించలేకపోయమన్నారు. ప్రస్తుతం జరగనున్న కులగణనలో కుమ్మర కులస్తులం అని ఖచ్చితంగా పొందుపర్చి తమ బలం, ఐక్యత చాటుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి ఒక్క కుమ్మర కులస్తులు దీనిని గమనించి పాటించాలని కోరారు. దీని వల్ల భవిష్యత్తులో తమ కులానికి మరిన్ని ప్రయోజనాలు నమకూరుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు సిల్వర్ జనార్ధన్, చలిగంటి బిక్షమయ్య, చలగంటి శ్రీనివాస్, కోరంపల్లి శ్రీనివాస్, బుచ్చి రాములు, చంటి రాధాకృష్ణ, కొత్తపల్లి సర్వయ్య, గుమ్మడిదల వెంకటనారాయణ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## పాటిబండ్ల కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం కార్పొరేషన్ బ్యాంక్ కాలనీకి చెందిన ప్రముఖ డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ మాతృమూర్తి పాటిబండ్ల రాణి ప్రమీల ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి చేరుకుని రాణి ప్రమీల చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని, సుదర్శన్, రత్నాకర్ మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, పాటిబండ్ల ప్రసాద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం...

- వేలాదిమంది గిరిజనులతో సాంస్కృతి సంప్రదాయాలతో ప్రదర్శన...
- హాజరవుతున్న పలువురు నేతలు...
- భక్త రామదాసు కళాక్షేత్రాన్ని పరిశీలించిన తెలంగాణ గిరిజన సంఘం నాయకులు....



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని, సమ్మేళనం జరుగు స్థలాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం , భూక్యా శ్రీనివాస్ నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, గిరిజన సంఘం నగర నాయకులు దుంగ్రోత్ శంకర్ నాయక్,బోడ మోహన్ నాయక్,దారవత్ ప్రభాకర్ నాయక్ లు పరిశీలించారు, ఉదయం 10 గంటలకు ఏలియన్ గ్రౌండ్ నుండి గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో భారీ ప్రదర్శన ర్యాలీ ఉంటుందని వారు తెలిపారు. 11 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రంలో సమ్మేళనం జరుగుతుందని ఈ సమ్మేళనంలో గిరిజన, ఉద్యోగ సంఘాలు, గిరిజన ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు మేధావులు పాల్గొంటారని వారు తెలిపారు. సమ్మేళనం జయప్రదం కోసం అందరూ కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు.

# లక్ష్మీ నగరం ఏకలవ్య పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాలాలను సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- వంట గదిలో గంటే తిప్పి కూరను పరిశీలించిన ఎమ్మెల్యే

కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 4



దుమ్ముగూడెం మండల పర్యటనలో భాగంగా సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండల కేంద్రం లక్ష్మీనగరంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను. పక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల(రేగుబల్లి 1 ) ను సోమవారం సందర్శించారు. ముందుగా ఏకలవ్య పాఠశాలను సందర్శిం చిన ఆయన విద్యార్థుల చదువు,స్థితిగతులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను, విద్యావిధానం వసతులను, పిల్లల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకు న్నారు. వంటగది కొద్దిసేపు కూర గిన్నెలో గంటేను తిప్పి ఉడుకుతున్న కూరను పరిశీలిం చారు. తరగతి గదులు పాఠశాల పరిసరాల ను సంబధిత అధికారులు ఉద్యోగుల సమక్షం లో క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యానికి గురికాకు ండా జాగ్రత్త వహించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు అనంతరం పక్కనే ఉన్న రేగుబల్లి 1 ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శిం చారు ఈ సందర్భంగా పాఠశాల తరగతుల ను కలియ తిరిగిన ఆయన విద్యార్థులతో కొద్దిసే పు ముచ్చటించారు. పాఠశాలలు అందుతున్న సౌకర్యాలు గురించి భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు తాజాగా అనారోగ్యానికి గురైన వారెవరైనా ఉన్నారని అక్కడే ఉన్న వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మెరుగైన విద్యను అందించ డంపట్ల దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమ ంలో ఏకలవ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ్ యాదవ్ ఏ ఎన్ ఎమ్ దుర్గాదేవి వార్డెన్ ప్రశాంత్ వర్మ ఏకలవ్య పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు లు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





# దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, ప్రశ్న పత్రాల పుస్తకాలు పంపిణీ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 4:** దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి శ్రీ ఎల్లయ్య రెడ్డి 1986లో 10వ తరగతి చదివి, ప్రస్తుతం పాల్వంచలో ప్రైవేటు ఉపాధ్యాయునిగా కఠినమైన గణితం సబ్జెక్టును అతి సులభంగా బోధిస్తూ, అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు.తాను చదువుకున్న పాఠశాలపై మక్కువ తో సోమవారం ఆయన దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన 30 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు,గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రాల మాదిరి ప్రశ్నాపత్రాల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి సోదరులు ప్రసాద్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## నరసాపురం ప్రభుత్వ ప్రకృతి-యోగా వైద్యశాలను సందర్శించి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 4**

దుమ్ముగూడెం మండలం నర్సాపురంలో గల ప్రభుత్వ ప్రకృతి యోగ వైద్యశాలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులతో ప్రజలతో మాట్లాడి ఆయన అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పరిస్థితులకనుగుణంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుభాష్ అధికారులు-వైద్యసిబ్బంది ఆశా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 4**

దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు ఖాళీ సర్వం కోల్పోయిన కూరం ప్రశాంత్ కుటుంబానికి యలమంచి సీతారామయ్య ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు వంట సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా ఉన్న కారం ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు పెద్ద మనసుతో ముందుకు రావాలని తమకు తోచిన సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శీను బాబు,స్థానిక మాజీ ఎంపీటీసీ పెనుబల్లి సీతమ్మ, కూర్మం వీరభద్రం,పెనుబల్లి ప్రసాద్, కొమరం వీర్రాజు , మడివి అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## వంగవీడులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి**

మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో సన్న రకం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగే వరి కొనుగోలు కేంద్రాన్ని దర్శిశాంతి ఐకేపీ అధ్యక్షురాలు ప్రారంభించారు. కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మాజీ సర్పంచు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుళ శ్రీనివాస్ రెడ్డి , ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఐలూరి జనార్దన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, ఓబుల లక్ష్మారెడ్డి, సిద్ధిపోగు ప్రసాద్, ఏసు పోగు ప్రభాకర్, భూక్య సక్రు, పస్తం చిరంజీవి, ఓబుల మురళీకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై న్యాయ విజ్ఞాన, అవగాహన సదస్సు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి**

మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల మధిరలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో హ్యూమా న్ రైట్స్ మరియు లీగల్ సర్వీస్ వారు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరా లలోపు బాల బాలికలపై అత్యాచారం జరిపితే ఫోక్సో చట్టం కింద జైలు శిక్ష పడుతుందన్నారు. పిల్లలు పనులకు వెళ్లకుండా పాఠశాలలో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ప్రిన్సిపాల్ శ్రావణి మాట్లాడుతూ పిల్లలు సమాజంలో చెడ్డ అలవాట్లకు లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు. మనల్ని ఎవరో చూస్తున్నారని కాకుండా మనకి మనం కరెక్ట్ వే లో వెళ్లాలన్నారు. హ్యూమాన్ రైట్స్,పి.ఎల్.వి సభ్యులు కోట వెంకటల్,కన్నెపోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్), సుజాత, యశోద, విజయలక్ష్మి, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ ప్రగతికి అంకితభావం గల ఉపాధ్యాయులే కారణం

- **కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 4 :**

మండల పరిధి నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో అత్యున్నతమైన ప్రగతికి మూలం అంకితభావం గల ఉపాధ్యాయులు పనితీరు కారణమని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాస్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం కాంప్లెక్స్ పరిధి 25 పాఠశాల ప్రధానోపాధ్యా యుల ప్రత్యేక సమావేశాన్ని నరసాపురం ఉన్నత పాఠశాల మీటింగ్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పాఠశాలలో గుణాత్మకమైన విద్య సాధనతో పాటు పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధిలో దృష్టి సారించి విద్యార్థులను అన్ని రంగాలలో ముందు తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ కె దశమ్ బాబు మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయుని సందర్శన తమకు ఎంతో మనోధైర్యాన్ని పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలను సాధిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు లందరూ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులు అందరూ కలిసి కాంప్లెక్స్ స్థాయిలో స్పోర్ట్స్ డే/ ప్లే డే నిర్వహించి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలని ఏకగ్రీ తీర్మానం చేశారు. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు కె దసంబాబు, పి నిశ్చల్ కుమార్, డి రాంబాబు, వి రాంబాబు, ఆర్ నాగరాజు, ఎస్ శ్రీనివాస్, కే చిట్టి బాబు, కే భద్రయ్య, సిహెచ్ లక్ష్మీపతి, ఎం సారయ్య ,ఎస్ శ్రీనివాసరావు ఎం కిషన్, ఎస్ రమేష్ బాబు, సిహెచ్ నాగేంద్రకుమార్ ఎం జయవర్ధన్, దుర్గాదేవి, సుజాత, జ్యోతి, అనురాధ, సౌజన్య ,పుష్పశ్రీ ,ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎమ్మెల్యేని కలిసిన అంజిపాక గ్రామ రైతులు




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 4 :**

దుమ్మగూడెం మండల పరిధిల అంజిపాక గ్రామానికి చెందిన రైతులు సోమవారం భద్రా చలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కలిసి తమ వర్షాధార భూములకు పోడు భూములకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. తమ భూములకు ఎటువంటి నీటి ఆధారం లేకపోవడంతో వర్షం వస్తే పంట లేకుంటే ఎండిపోవడమే నని తద్వారా వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఆర్థిక నష్టాలు ఊబిలోకి వెళు న్నారని గ్రామస్తులు ఆయన ముందు వాపో యారు. ప్రభుత్వం ద్వారా మా భూములకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం ఐటీడీఏ నుండి బోర్లు మోటార్లు సౌకర్యం కల్పించాలని వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉబ్బ చిన్నారావు అంజుపాక గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీచేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 4:**

తెలంగాణ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి పథకం ద్వారా 100% రాయితీపై మంజూరైన ఉచిత చేపపి ల్లలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రా వు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న అయన ఈ సందర్భంగా మత్స్యకార శాఖ ద్వారా ఏర్పాటు చేసిన బొచ్చే, రోహు, బంగారు తీగ సంతతికి చెందిన చేప పిల్లలను మండల రైతులకు మత్స్యకారులకు మత్స్యకార సొసైటీలకు అందించా రు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడు తూ దుమ్ముగూడెం మండలంలో 37 గ్రామ పంచాయితీలలోని 120 చెరువులలో 8,15, 700 చేప పిల్లలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార శాఖ ద్వారా అందిస్తున్నట్లు తెలిపా రు. మారుమూల ఏజెన్సీ గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత చేప పిల్లలు ఎంతగానో ఉపయోగపడ తాయని గ్రామాలలో ఉన్న చెరువులు చిన్నచిన్న కుంటలలలో ఈ చేప పిల్లలు మేతకు ఎటువంటి ఏర్పాట్లు చేయకుండానే సహజ సిద్ధంగా దొరికే మేతతోనే ఎదుగుతాయని అన్నారు. గ్రామాలలో జరిగే పండగలు శుభకార్యాలు పెళ్లిళ్లు జరిగే సమయంలో స్థానిక ప్రజలకు మార్కెట్ ధర కన్నా తక్కువ ధరకే ఈ చేపలు దొరికే పరిస్థితి ఉంటుందని తద్వారా రైతులకు ఆదాయం రావడంతో పాటుచేపలు కొనుక్కు నే స్థానిక ప్రజలకు కూడా తక్కువ ధరకే చేపలు దొరికే పరిస్థితి ఉంటుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత పేద ప్రజలకు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజే శారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా మత్స్యశాఖ అధికారి తియాజ్ మహమ్మద్ ఖాన్ మండల ఎంపీడీఓ ఈదయ్య జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు బుచ్చయ్య ఎంపీవో రామకృష్ణ ఏవో రామనవీన్ కుమార్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మత్స్యకారులు, స్థానిక రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.